# టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు

- జాతీయ పార్టీ నినాదం ఎత్తుకున్నా ఫలితం శూన్యం
- బిజెపి ఒబిసి జాతీయ అధ్యక్షుడు, ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు తిరస్కరించారని, అందుకే జాతీయ పార్టీ పేరుతో సిఎం కెసిఆర్ కొత్త నినాదాన్ని ఎత్తుకున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపికి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బాగ్‌లింగంపల్లిలో రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయాన్ని డాక్టర్ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌జీ, ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ రమేశ్‌రామ్, కవాడీగూడ, హియాత్‌నగర్, మల్కాగిజిరి, బాగ్‌అంబర్‌పేట, సరూర్‌నగర్ రచనశ్రీ, మహాలక్ష్మి రామన్‌గౌడ్, వి.శ్రావణ్, పద్మా వెంకటరెడ్డి, ఆకుల శ్రావణి, బిజెపి నేతలు గడ్డం నవీన్, ఉదయ్‌కుమార్ భాగవత్, ఎదుళ్ళ వెంకటరెడ్డి, గడ్డమీది విజయకుమార్‌గౌడ్, ఓబీసీ సెల్ కార్యవర్గసభ్యుడు నడిగొప్ప శ్రీనివాస్ నాయీ, రామ్‌నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. రవిచారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. తెలంగాణ ప్రజలు గుర్తించాలని, రాష్ట్రంలో జరిగిన అన్ని ఉప ఎన్నికలు జరిగిన దుబ్బాక, హుజురాబాద్, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని, మునుగోడు ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేసినా నైతికంగా బిజెపి విజయం సాధించిందని అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన కార్యక్రమం కింద దేశ వ్యాప్తంగా 8 సంవత్సరాల కాలంలో 3.50కోట్ల మందికి మహిళలకు ఇళ్లను కేటాయించి యజమానులుగా చేశారని, కాని తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఇళ్లకు కేవలం పట్టుమని మూడు వేల ఇళ్ళను నిర్మించకపోవడం సిగ్గుచేటని అన్నారు. హైదరాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్ రూ.5వేల కోట్ల అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతోందని తీవ్రంగా విమర్శించారు. రోజుకు రూ.కోటి రూపాయలు వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి కేంద్ర ఇతోధికంగా నిధులను కేటాయిస్తోందని, కాని ఈ విషయాన్ని ట్విట్టల్ టిల్లుగా పేరొందిన వారికి తెలియదని,



ప్రసంగిస్తున్న బిజెపి ఒబిసి జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్, చిత్రంలో రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి

నగరానికి వస్తున్న ఆదాయం అంత ఎక్కడికి వెళ్తుందని ప్రశ్నించారు. ఈ విషయంలో చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లీస్ ఒక గూటి పక్షులేనని, తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని, కెసిఆర్ ఆడుతున్న నాటకాలన్నీ చూసిన ప్రజలు ఓటుతో సమాధానం చెప్పడానికి సద్దమవుతున్నారరని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో సిఎం యోగిఆదిత్యనాథ్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రూ.1.50వేలకోట్ల బడ్జెట్ ఉందని, కాని అనంతరం ఆ రాష్ట్రంలో ఎటువంటి పన్నులు విధించకుండా రూ.6.50లక్షల కోట్ల ఆదాయాన్ని పెంచుకోవడం జరిగిందని, కాని తెలంగాణ రాష్ట్రంలో అటువంటి పరిస్థితి లేదని, ప్రజలపై పన్నుల రూపేణ విపరీతంగా భారాన్ని మోపుతున్నారని అన్నారు. గోవా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వృద్దులకు నెలకు రూ.2500 ఫించన్ ఇస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ.2వేలు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.



## పుల్వామా అమరవీరులకు ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లపై ఉగ్రదాడిజరిగి నేటికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ అమరజవాన్లకు ఘన నివాళి అర్పించారు. వారి అత్యున్నత త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోమంటూ ఆయన ట్విట్టర్‌వేదికగా స్పందించారు. వారుచూపించిన ధైర్యసాహసాలే మనల్ని ముందుకు నడిపిస్తున్నాయని ఆయన ట్వీట్‌చేసారు. పటిష్టమైన భారత్‌నిర్మాణానికి మరింతగా ముందుకు అడుగులు పడుతున్నాయని మోడీ అన్నారు. సిఆర్‌పిఎఫ్ ఇతర భద్రతాదళాలు కూడా పుల్వామా దాడిలో అమరులకు నివాళులర్పించాయి. సిఆర్‌పిఎఫ్ ప్రత్యేక డిజి దల్జీత్‌సింగ్‌చౌదరి, జమ్ముకాశ్మీర్‌పోలీస్, ఇండియన్ ఆర్మీ తదితర విభాగాలు పుల్వామాలోని అమరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించాయి. లెఫ్టినెంట్‌ఘనరల్ ఎఎస్ అజూలా, కాశ్మీర్ ఎడిజిపి విజయ్‌కుమార్, ఆపరేషన్స్ ఐజి ఎంఎస్ భాటియా, డిఐజి రయీస్ భట్, పుల్వామి డిప్యూటి కమిషనర్ తదితరులు పుల్వామా అమరవీరులకు నివాలులర్పించారు.

## తాగి డ్రైవ్‌చేసినందుకు వెయ్యిసార్లు ఇంపొజిషన్

**తిరువనంతపురం, ఫిబ్రవరి 14:** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కేరళలోని కొచ్చి పోలీసులు షాక్ ఇచ్చారు. పాఠశాల విద్యార్థుల తరహాలో వారితో ఇంపోజిషన్ రాయించారు. ఆదివారం కొచ్చిలో ఓ ప్రైవేటు బస్సు ఢీకొనడంతో ద్విచక్రవాహనదారుడు మరణించాడు. దీనితో హైకోర్టు జోక్యంచేసుకని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. అప్రమత్తం అయిన పోలీసులు తనిఖీలుచేపట్టారు. ఈ క్రమంలో పట్టుబడిన మందుబాబులకు త్రిపునితురపోలీసులు వింత శిక్షలు అమలుచేసారు. ఇకపై తాగి డ్రైవింగ్ చేయను అని వారితో వెయ్యిసార్లు రాయించారు. ఇంపొజిషన్ రాసినప్పటికీ వారికి అసలు శిక్ష తప్పదని పోలీసులు స్పష్టం చేసారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బిజెపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో జరగనున్న పలు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు బిజెపి అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయుల అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డి పేరును ప్రకటించింది. ఏపిలోని ప్రకాశం-నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల అభ్యర్థిగా సన్నారెడ్డి దయాకర్, కడప-అనంతరం-కర్నూల్ అభ్యర్థిగా నాగరూరు రాఘవేంద్ర, శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్టణం అబ్యర్థిగా మాదవ్‌లను బరదిలోకి దించుతున్నట్లు బిజెపి ప్రకటించింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 16న నోటిఫికేషన్ వెలువడనుండగా, 23వ తేది వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించారు. మార్చి 13న పోలింగ్, 16న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పదవి కాలం మార్చి 29వ తేదితో ముగియనుండగా, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ పదవి కాలం మే 1వ తేదితో పూర్తికానుంది.

## ఇంటర్నేషనల్ డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

**మన్సూరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను మల్కాజ్‌గిరి ఎస్‌ఓటి పోలీసులతో పాటు నాచారం పోలీసుస్టేషన్ పోలీసులు అరెస్టుచేసి వారి వద్ద నుండి సుమారు రూ.55 లక్షల విలువైన సుడోఎఫిడ్రిన్ ద్రవ్యంతో పాటు బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఎల్‌బినగర్‌లోని సిపి క్యాంపు కార్యాలయంలో వివరించారు. మహారాష్ట్ర పుణేకు చెందిన షేక్ ఫరీద్ మహ్మద్ తన తండ్రి వ్యాపారం చూసుకుంటూన్నాడు. కాగా తన సొంత చెల్లెలు స్వలేహ తన భర్తతో కలిసి చెన్నైలో ఉంటుంది. అయితే ఫరీద్ నిత్యం చెన్నైలోని తన చెల్లెలు వద్దకు వెళ్లుండేవాడు. ఈ క్రమంలో తన బావ ఐన బషీర్ విదేశీ వస్తువుల వ్యాపారం చేస్తుండగా ఫరీద్ మరియు అతని స్నేహితుడు ఫైజల్ సైతం ఇదే వ్యాపారం చేస్తుండేవారు. ఈ క్రమంలో ఫైజల్ స్నేహితుడు రసూలుద్దీన్ డ్రగ్స్ వ్యాపారం చేస్తూ వీరిని సైతం డ్రగ్స్ సప్లయర్స్‌గా మార్చి డబ్బులు బాగా సంపాదించేవారు. ఈ క్రమంలో మలేషియా నుండి మన దేశానికి సూడోఎఫిడ్రిన్ ను వివిద కొరియర్స్ నుండి తెప్పించి వెంటనే వాటిని ఆస్ట్రేలియా వంటి దేశాలకు ఎగుమతి చేసేవారు. అదేవిదంగా బంగారంతో పాటు ఇతర వస్తువులను స్మగ్లింగ్ చేస్తూ పేణే, హైద్రాబాద్, చెన్నై వంటి నగరాలలో విక్రయించేవారు. కాగా గత సంవత్సరం డిసెంబర్‌లో ఈ ముఠాలోని ప్రన సూత్రధారులైన మహ్మద్ ఖాసీంతో పాటు రసూలుద్దీన్‌లను రాచకొండ పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు. అనంతరం వారిని కస్టడికి తీసుకుని విచారించగా మిగతా ఇద్దరి బాగోతం బయటపడింది. ఈ క్రమంలో వీరిపై ఎస్‌ఓటి పోలీసులు నిఘా పెట్టడంతో మంగళవారం ఉదయం ఫరీద్‌తోపాటు ఫైజల్ నగరానికి వచ్చి డ్రగ్స్ సరఫరా చేస్తుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్దనుండి 500 గ్రాముల డ్రగ్స్‌తో పాటు 80గ్రాములు బంగారంను స్వాదీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసుకుని నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేయనున్నట్లు సిపి తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్‌బస్ నుంచి టాటా సన్స్ 250 విమానాల కొనుగోలు

- ప్రాథమిక ఒప్పందంపై సంతకాలు

**బెంగళూరు, ఫిబ్రవరి 14:** టాటాల అధీనంలోని ఎయిర్ ఇండియా ఫ్రాన్స్ కేంద్రంగాఉన్న విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్‌తో 250 విమానాల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకుంది. టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మంగళవారం ఈ ఒప్పందం వివరాలుప్రకటించారు. వీటిలో 40 పెద్ద బాడీ ఎ350 విమానాలు, 210 చిన్న ఎయిర్‌బస్ విమానాలను కొనుగోలుచేయనున్నట్లు ఎయిర్‌బస్ ప్రకటించింది. ఎయిర్‌బస్‌తో మాకు




మంచి సంబంధాలున్నాయని, ఈరోజే టాటాసన్స్ ఎయిర్‌బస్‌నుంచి 250 విమానాలు కొనుగోలుకు ప్రాథమిక ఒప్పందంచేసుకున్నట్లు తెలిపారు. విడియోకాన్ఫరెన్స్‌ద్వారా ఆయన ఈ ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎయిర్బస్‌సిఇఒ గ్యుల్యామ్ ఫారీలు ఈ భాగస్వామ్య ఒప్పందంలో పాల్గొన్నారు. గత ఏడాదిజనవరిలోనే టాటాగ్రూప్ 18వేల కోట్లకు ఎయిర్‌ఇండియాను కొనుగోలుచేసింది. ఈక్రమంలోనే విస్తరణ ప్రణాళిక కింద విహాన్‌పేరిత ఎయిర్‌ఇండియావిస్తరణ ప్రణాళతికనుప్రకటించింది. వచ్చే ఐదేళ్లలో తన మార్కెట్ వాటాను 30శాతానికి పెంచుకోవాలనినిర్ణయించింది. అంతేకాకుండా గత నవంబరులోనే టాటాగ్రూప్ విస్తారా విమానసంస్థను విలీనంచేస్తున్నట్లుప్రకటించింది. సింగపూర్‌ఎయిర్‌లైన్స్ వాటాను మొత్తం విలీనంచేసుకుంది. దీనితోఎయిర్‌ఇండియా అతిపెద్ద అంతర్జాతీయ విమానయానసంస్థగా నిలిచింది. అలాగే దేశంలో రెండో అతిపెద్ద క్యారియర్‌గా అవతరించింది. కాగా ఈకార్యక్రమంలో చంద్రశేఖరన్ మాట్లాడుతూ వైడ్ బాడీ విమానాలను 16 గంటలకుపైగాప్రయాణాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వరంగానికి చెందిన ఎయిర్‌ఇండియాను కొనుగోలుచేసిన టాటాసన్స్ మొత్తం 470 విమానాలు కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ముందు ఎయిర్బస్‌కు తాజాగా ఆర్డర్ ఇచ్చింది. మిగిలిన విమానాలను అమెరికాసంస్థ బోయింగ్‌నుంచి కొనుగోలుచేసే అవకాశం ఉంది. 17 ఏళ్ల తర్వాత ఎయిరిండియా చేపట్టిన తొలి ఆర్డర్‌కాగా ఎయిర్‌ఇండియాను సాధించినతర్వాత చేపట్టిన తొలి ఆర్డర్‌కూడా ఇదే. 17 ఏళ్లక్రితం బోయింగ్‌నుంచి 68, ఎయిర్బస్‌నుంచి 43విమానాలను ఎయిర్‌ఇండియా కొనుగోలుచేసింది. అంతేకాకుండా తాజాగా 250 ఎయిర్బస్, 220 బోయింగ్ విమానాల కొనుగోలు విలువ మొత్తం 150 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. వచ్చే ఎనిమిదేళ్లపాటు వీటిని తయారీ సంస్థలు డెలివరీ చేస్తాయి.

ఎయిర్‌బస్‌తో ఎయిర్ ఇండియా ఒప్పందంపై ప్రధానిమోడీ ప్రశంసలు కురిపించారు. ఈ ఒప్పందం కారణంగా భారత్‌ఫ్రాన్స్‌మధ్య వ్యూహాత్మక బంధం మరింత బలోపేతం అవుతున్నదన్నారు. పౌరవిమానయానరంగంలో మరింత వృద్ధిచెందాలన్న భారత ఆకాంక్షలను చేరుకోవడంలోనూ ఈ డీల్ ఉపయోగపడనుందన్నారు. గడచిన 8 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 147కి పెరిగిందన్నారు.

ఉడాన్‌స్కీం ద్వారా మారుమూల ప్రాంతాలకుసైతం విమాన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసిందని, రానున్న 15 ఏళ్లలో భారత్‌కు దాదాపు రెండువేల విమానాలు అవసరం ఉంటుందన్నారు. భారత్ ఫ్రాన్స్ స్నేహపూర్వక బంధానికి ఈ ఒప్పందం మరోమైలురాయి అవుతుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యాక్రాన్ అన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య కన్నుమూత

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య (72) మంగళవారం ఉదయం 10:30కి నిజాంపేట ప్రగతి నగర్‌లోని తన నివాసంలో గుండె సంబంధిత సమస్యతో కన్నుమూసారు. ఆయనకు భార్య సీతారత్నకుమారి, కూతురు సంధ్యామాధురి, కుమారుడు నవీన్‌కుమార్ ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడేనికి



చెందిన సీతారామయ్య ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్త తోపాటు వివిధ దినపత్రికల్లో పనిచేశారు. కథారచయితగా కూడా ఆయన సుపరిచితులు. స్టాక్‌మార్కెట్ స్పెషలిస్టుగా రాణించిన మారేమండ పలు బిజినెస్ పత్రికలను కూడా నిర్వ హించారు. కాగా సీతారామయ్య కుమార్తె అమెరికా నుంచి రావడం ఆలస్యం కారణంగా అంత్యక్రియలను 16న నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు నవీన్‌కుమార్ తెలిపారు.

## మీడియా స్టింగ్ ఆపరేషన్‌లో చేతన్‌శర్మ నిజాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** భారత క్రికెట్‌జట్టులో జరుగుతున్న పలు లోపభూయిష్ట విదానాలపై చీఫ్‌సెలక్టర్‌చేతన్‌శర్మ ఒక ప్రముఖ మీడియా ఛానెల్‌నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిపోయారు. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ, బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ మధ్య చెలరేగిన వివాదం భారత




ఆటగాల్లు మ్యాచ్‌కి ముందు ఫిట్‌నెస్‌కోసం ఇంజక్షన్లు తీసుకుంటున్నట్లు కూడా చెప్పాడు. ఇపుడు శర్మ మాటలు భారత్‌క్రికెట్‌లోప్రకంపనలు రేపుతున్నాయి. క్రికెటర్ల ఫిట్‌నెస్‌గురించి చేతన్‌శర్మ స్టింగ్ ఆపరేషన్‌లో మాట్లాడుతూ భారత క్రికెటర్లు ఒకవేళ్ల పూర్తిస్థాయిలో ఫిట్‌గా లేకపోతే మ్యాచ్‌కి ముందు ఇంజక్షన్‌తీసుకుని కనీసం 80శాతం ఫిట్‌గా ఉండేలాచూసుకుంటున్నారన్నాడు. బుమ్రా కనీసం కిందకు వంగలేనిస్థితిలో ఉన్నాడని మరో ఇద్దరు క్రికెటర్లుకూడా ప్రైవేట్‌గా ఇంజక్షన్లుతీసుకుని ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పాడు. ఆ ఇంజక్షన్లు పెయిన్ కిల్లర్లుకాదని ఒకవేళ పెయిన్‌కిల్లర్ ఇంజక్షన్ తీసుకుంటే డోపింగ్ టెస్టులో దొరికిపోతారని చేతన్‌శర్మ చెప్పాడు. విరాట్‌కోహ్లీ, సౌరవ్‌గంగూలీ వివాదంపై మాట్లాడుతూ గంగూలీ కారణంగానే కోహ్లీ కెప్టెన్సీ కోల్పోయినట్లు భావిస్తున్నాడని, కానీ ఆరోజు సెలక్షన్‌కమిటీ విడియోకాన్ఫరెన్స్‌లో సుమారు 9మంది ఉన్నామని, గంగూలీ ఆమీట్‌లో కోహ్లీతో కెప్టెన్సీ వదిలేయడంపై మరోసారి ఆలోచించు అని చెప్పాడు. బహుశా కోహ్లీ ఆమాటలు వినలేదేమోకానీ ఆ తర్వాత కొన్నిరోజులకు మీడియామీట్‌లో కోహ్లీపరోక్షంగా గంగూలీని టార్గెట్‌చేసి మాట్లాడాడని, తనకి చెప్పకుండానే కెప్టెన్సీనుంచి తప్పించారని వెల్లడించాడన్నాడు. దాంతో కోహ్లీ అబద్ధం చెపుతున్నాడని కూడా గంగూలీ స్పందించాడని, కానీ కోహ్లీ ఎందుకు అబద్ధం చెప్పాడు అని అందరూ అనుకున్నారని, అక్కడే మొదలైంది బోర్డు వర్సెస్ ప్లేయర్ల గొడవ అని చేతన్‌శర్మ చెప్పాడు. రోహిత్‌శర్మకి సౌరవ్‌గంగూలీ అనుకూలం ఏమీ కాదని కానీ విరాట్ అంటేమాత్రం ఆతనికి నచ్చదని, రోహిత్‌శర్మ ఇకపై టి20 జట్టులో ఎక్కువ కాలం కొనసాగడని, ఆతనితోపాటు కోహ్లీకూడా కష్టమేనని, హార్ధిక్‌పాండ్యకి కెప్టెన్సీ ఇచ్చిశుభ్‌మన్‌గిల్‌కి అవకాశాలిస్తామని చేతన్‌శర్మ వెల్లడించాడు. భారత్‌జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ఆడుతోందన్నాడు.

# సంత్ సేవాలాల్ మహారాజ్.. గొప్ప ఆధ్యాత్మికవేత్త

## జయంతి సందర్భంగా బంజారా, లంబాడాలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** బంజారా, లంబాడాల ఆరాధ్య దైవం, సంత్ సేవాలాల్ మహారాజ్... దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు లంబాడా, బంజారా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి బంజారా హిల్స్‌గా పిలవబడుతున్న ప్రాంతంలో, మూడు శతాబ్దాల క్రితమే సేవాలాల్ మహారాజ్ నడయాడారని, అదే బంజారాహిల్స్ నేల మీద వారి పేరుతో నిర్మించిన భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనందంగా ఉన్నదని సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ వస్తే అణగారిన వర్గాల అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి తగిన గుర్తింపు దక్కుతుందదనడానికి వారి జయంతి ఉత్సవాల నిర్వహణ మరో ఉదాహరణగా నిలిచిందని సిఎం కెసిఆర్ అన్నారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటం కోసం వారు చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశ వ్యాప్తంగా ఉన్న లంబాడా, బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రధాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి, విశ్వవ్యాప్తంగా వున్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని సిఎం కెసిఆర్ అన్నారు. బంజారా, లంబాడా వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలోని తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి.... 'మా తాండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశామన్నారు. అంతే కాకుండా... ప్రతి తాండా గ్రామ పంచాయితీలో వొక గ్రామ పరిపాలన భవన్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ దిశగా గిరిజన సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని సిఎం కెసిఆర్ అన్నారు. గిరిజన బిడ్డల ఆత్మగౌరవం ఫరిడవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు, ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు తదితర రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో వారు దేశానికి కీర్తి తెచ్చే దిశగా ఎదుగుతుండటం తనకెంతో సంతోషంగా ఉందని సిఎం అన్నారు.

# నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు




గంజాయి, ఎండిఎంఎ స్మగ్లర్ల అరెస్టు వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు గంజాయి స్మగ్లింగ్ చేసే అంతరాష్ట్ర ముఠాతో పాటు ఎండిఎంఎ స్మగ్లింగ్ చేసే మరో నేరగాడిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్మగ్లర్ల నుంచి 110 కిలోల గంజాయితో పాటు 40 గ్రాముల ఎండిఎంఎ మాదకద్రవ్యం మాత్రలను, ల క్షా 50 వేల రూపాయల నగదును ఇంకొన్ని సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళ వారం మీడియాకు వెల్లడించా రు. ఇందులో గంజాయి ముఠా వివరాలు ఇలావున్నాయి. మహారాష్ట్రలోని ముంబాయి థానే ప్రాంతానికి చెందిన బిల్కిస్ మహమ్మద్ సులేమాన్ షేక్ (32) అనే మహిళతో పాటు ఆమె భర్త అలియాస్‌గర్ సఫుద్దీన్ రాంపూర్‌వాలా (34)లు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు. వీరిద్దరు చాలా కాలంగా ముంబాయిలోని అనేక ప్రాంతాలలో గంజాయిని అమ్ముతున్నారు. ఇందుకుగానూ తెలుగు రాష్ట్రాలకు చెందిన గంజాయి స్మగ్లర్ల నుంచి భారీగా వంద కిలోలు అంతకన్నా ఎక్కువగా కొంటూ దానిని కారులో ముంబాయికి తరలించి అక్కడ చిన్నప్యాకెట్లుగా మార్చి అమ్ముతుంటారు. ఈ క్రమంలో తెలంగాణలోని జహీరాబాద్‌కు చెందిన ముర్తుజా షేక్ (35) అనే మరో స్మగ్లర్ పరిచయం అయ్యాడు. ఇతని స్వస్థలం ముంబాయిలోని గోవండి కావడం గమనార్హం. మొదట్లో రాంపూర్‌వాలా దంపతులు ముంబాయికి చెందిన రకీబ్ అనే వ్యక్తి ను ంచి గంజాయిని కొనేవారు. రకీబ్ కూడా స్మగ్లర్ కావడం విశేషం. ఇతను ఎపిలోని అరకుకు చెందిన గంజాయి సాగుదారు శ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొనేవాడు. తాము కూడా అరకు నుంచి గంజాయి కొంటే తక్కువ ధరకు లభిస్తుందని, దీనివల్ల ఎక్కువ లాభాలు వస్తాయని రాంపూర్ వాలా దంపతులు భావించి త మకు పరిచయం అయిన ముర్తుజాతో మాట్లాడారు.

రాంపూర్‌వాలా దంపతులకు అరకు నుంచి తక్కువ ధరకు గంజాయిని ఇప్పిస్తానని ముర్తుజా హామీ ఇచ్చి నాలుగు రోజుల క్రితం అందరు కలిసి ఇన్నోవా కారులో మహారాష్ట్ర నుంచి అరకు వెళ్లి 110 కిలోల నాణ్యమైన గంజాయిని కొన్నారు. అనంతరం దీనిని కారులో ముందరి భా గంలో సీట్ల కింద ఎవరికి అనుమానం రాకుండా దాచారు. అరకు వెళ్లిన వారిలో రాంపూర్‌వాల దంపతులతో పాటు మరో ముగ్గురు వున్నారు. వీరంతా మంగళవారం ఉదయం నగరంలోని ఎంజిబిస్ బస్ స్టేషన్‌కు వచ్చారు. అక్కడ ముర్తుజా 20 కిలోల గంజాయిని తీసుకుని ఆర్టీసీ బస్సులో జహీరాబాద్‌కు వెళ్లేందుకు సిద్దంగా వుండ ాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా రాంపూర్ వాలా దంపతులతో పాటు ముర్తుజా పట్టుబడ్డారు. వీరి వద్ద 110 కిలోల గంజాయితో పాటు లక్షా 50 వేల రూపాయల నగదు, ఒక ఇన్నోవా కారు, నాలుగు సెల్‌ఫోన్లు పట్టుబడ్డాయి. వీటి విలువ 36 లక్షల రూపాయలుగా తేలింది. ఇదే కేసులో ముర్తుజా భార్య హసీనా, అరకులో గంజాయి సాగుదారు శ్రీనివాస్, ముంబాయికి చెందిన అబ్దుల్ తప్పించుకున్నారు. వీరికోసం గాలిస్తున్నారు. కాగా ఈ ముఠాలోని బిల్కిస్ మహమ్మద్ సులేమాన్ షేక్ ఆమె భర్త అలియాస్‌గర్ రాంపూర్‌వాలాపై మహారాష్ట్రలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు స ంబంధించి 13 కేసులున్నాయి. ముర్తుజాపై భద్రాచలంలో ఒక కేసు వుంది. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

### ఎండిఎంఎ స్మగ్లర్ పట్టివేత

కాగా మరో ఘటనలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు ముంబాయికి చెందిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్‌ను పట్టుకున్నారు. ముంబాయిలోని వెస్ట్ అంధేరి ప్రాంతానికి చెందిన మెహ్రాజ్ ఖాజీ (34) స్థానికంగా ఓ చిరువ్యాపారి. అయితే ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఇతను దారి తప్పి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. ఈ క్రమంలో ముంబాయికి చెందిన మరో డ్రగ్స్ స్మగ్లర్ సూరజ్ గోస్వామితో పరిచయం పెంచుకుని అతని నుంచి తక్కువ ధరకు ఎండిఎంఎ రకం మాదకద్రవ్యాని ఖరీదు చేసి దానిని ముంబాయితో పాటు హైదరాబాద్‌లో తనకు తెలిసిన వారికి అమ్మేవాడు. హై దరాబాద్‌లో ఒక గ్రాము ఎండిఎంఎ మాదకద్రవ్యాన్ని ఇతను 10 వేల రూపాయలకు అమ్మేవాడు. ఇతనికి నగరంలో నమ్మకమైన పలువురు కస్టమర్లు వున్నారు. కాగా తన కస్టమర్‌ను కలిసేందుకు మంగళవారం చార్మినార్‌కు వచ్చిన మెహ్రాజ్ గురించి నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు పక్కా సమాచారం సేకరించి దా డి చేసి పట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 40 గ్రాముల ఎండిఎంఎ మాదకద్రవ్యంతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ మాదకద్రవ్యం విలువ నాలుగు లక్షల రూపాయలు వుంటుంది. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం చార్మినార్ పో లీ సులకు అప్పగించారు. కాగా మెహ్రాజ్‌పై ముంబాయిలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు సంబంధించి కేసు వుంది. ఈ సమావేశంలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈవెనింగ్ స్నాక్స్‌లో అరటిపండుతోపాటు మరో వంటకం

### నేటి నుంచి టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఈ ఏడాది వార్షిక పరీక్షల కంటే ముందు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. ఉత్తీర్ణత శాతం పెంచాలని ప్రత్యేక క్లాసులను నిర్వహించనున్నారు. నేటి(బుధవారం) నుంచి ఏప్రిల్ 1 వరకు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయంలో స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. అయితే విద్యార్థులు ఉదయం వచ్చిన తరువాత సాయంత్రం వరకు ఉండాలంటే వారు ఆకలికి తట్టుకోలేరు కాబట్టి వారికి సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా పౌష్టికాహార స్నాక్స్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4785 ప్రభుత్వ, జిల్లాపరిషత్, మోడల్ స్కూల్స్‌లో 10వ తరగతి చదువుతున్న 1,89,791 మంది విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాయంత్రం స్పెషల్ క్లాసులకు హాజరవుతున్న టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్నాక్స్‌ను అందించేలా చర్యలు తీసుకోవాలని 33 జిల్లాల డీఈవోలకు పాఠశాల డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. స్నాక్స్ కోసం ప్రతి విద్యార్థికి రోజుకు రూ. 15 చొప్పున కేటాయించారు. ప్రస్తుతం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ఏజెన్సీల ద్వారానే ఈ స్నాక్స్‌ను కూడా అందించనున్నారు. ప్రతిరోజు సాయంత్రం అందించే స్నాక్స్‌లో తప్పనిసరిగా అరటిపండును ఇస్తూ.. దానితోపాటు మరో వంటకాన్ని కూడా అందించాలని అధికారులు నిర్ణయించారు.

